ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6 ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు	సెం. మీ	18 4.40
కంట్రాక్టు	250 సెం. మీ.	12 నెలలకు	3.30
కంపెనీ మెంబర్లు, కోర్టు నోటీసులు			5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		సెం. మీ.	4.40
ప్యానల్స్, క్యాబినెట్			88.00
కంట్రాక్టు 120 ప్యానల్స్		12 నెలలు	27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ATION CENTRE PRADESH
113328



సంపుటి : 15 సంచిక 100 • సికిందరాబాద్ 10—1—1975 శుక్రవారం • 4 పేజీలు : 18 పైసలు

ఆకస్మిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్‌నాయకులకు సూచన

ప్రధానితో అబ్దుల్లా సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 9 (పి టి ఐ)

ప్రధాని ఇందిరాగాంధీతో నిన్న సాయంత్రం 45నిముషాలపాటు షేక్ అబ్దుల్లా చర్చలు జరిపారు.

ఆ చర్చలు సంతృప్తికరంగా సాగాయని అనంతరం అబ్దుల్లా విలేకరులకు చెప్పారు.

జేకే పార్టీ పార్టీ చర్చలు ముగిసిన అనంతరం ప్రధానితో షేక్‌అబ్దుల్లా సమావేశం జరిపారు.

షేక్‌అబ్దుల్లా చర్చలు అనంతరం జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ ప్రధానితో సమావేశమైనారు.

షేక్‌అబ్దుల్లాతో గత సంవత్సరం చర్చలు జరిపిన స్వరణ్‌సింగ్‌తోకూడా సాదిక్ సమావేశమైనారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు సూచించడానికి కమిటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9

గిరిజన ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడానికగల అవకాశాలను పరిశీలించి, తద్విషయంలో గ్రామీణులనిన చర్యలను అమలు చేయవలసిన కార్యక్రమాన్ని సూచించడానికై రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉన్నతాధికారి సంఘం నియమించినట్లు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కొణం శ్రీధర్‌రెడ్డి నిన్న ప్రకటించారు.

ఈ కమిటీ అడవులలో నివసించేవారి సమస్యలను పరిశీలిస్తుంది.

పార్టీ విజయావకాశాలపై దీక్షిత్ దృఢవిశ్వాసం

నాగార్జునసాగర్, జనవరి 9 (పి టి ఐ)

పోరుపోలియోలేని కేంద్రమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ రాగల ఆకస్మిక ఎన్నికలకు సిద్ధంగాఉండాలని సూచన ప్రాయంగా చెప్పినట్లు తెలియవచ్చింది.

ఎన్నికలలో పోటీచేయడానికి కేంద్రం నుండి ఆర్థిక ఉదితరసాదన సామగ్రిసహాయంగానే పెద్దగా ఆశించ పెట్టుకోవలసి కూడా శ్రీ దీక్షిత్ పార్టీనాయకులకు స్పష్టం చేసినట్లు శిబిరంలో పాల్గొన్నవారిద్వారా తెలిసింది.

ఆకస్మిక ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు ఆప్రోన్‌డంగా ఉండగలవని చెబుతూ "ఎన్నికలలో ఎటా విజయం సాధించడానికి నేను పిత్తరిక్కవక్కర లేదనుకుంటాను" అని శ్రీ దీక్షిత్ అన్నారు.

ఇదివరకు శిబిరానికి దిశ మంత్రి శ్రీ దీక్షితోపాటు పార్టీ ముఖ్యులు పరిశీలించి పర్యవేక్షించారు.

కాంగ్రెస్ కార్యదర్శి పత్తుడు డాక్టర్ హెచ్చి ఆస్సిన్ మాట్లాడుతూ హిందూ మహాసముద్ర ప్రాంతంలో అమెరికా నౌకా దళం రక్షణలాం సాగిస్తున్న ఆందోళనకర కార్యకలాపాలు గురించి ప్రస్తావించారు. దేశం సమైక్యంగా ఉన్నపుడే ఈ పరిస్థితిని ఎదుర్కొనడం సాధ్యం కాగలదని డాక్టర్ ఆస్సిన్ అన్నారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ జగదీశ్‌జోషి బీహార్‌లో శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ సాగిస్తున్న ఉద్యమం పూర్తిగా అపమార్గం పట్టిందన్నారు.

యువజన నాయకుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ యశ్‌పాల్‌కపూర్ స్వాతంత్ర్యోద్యమకాలంలో కాంగ్రెసుకు లభించిన ఆదరణకీ ప్రతిష్ఠకు తిరిగి లభించాలంటే అర్హులిస్తులు, మేధావుల సర్వావ సమాజాల్ని పార్టీ పొందగలగాలన్నారు.

జె పి ఉద్యమ ప్రభావం బీహార్‌లో ఏమంతగా లేదని ఫ్యాక్టరీ కార్మికులలోను వ్యవసాయ కార్మికులలోనూ ఆ ఉద్యమ ఛాయలు కూడా లేవని అయన అన్నారు.

చమురు సంక్షోభంవల్ల పేద దేశాల పరిస్థితి దుర్భరమయే ప్రమాదం

బ్రిటిష్ మంత్రి బిలోగ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 9 (పి టి ఐ)

మూడవ ప్రపంచ దేశాలకు అందజేసే సహాయంలో కొన్ని సంపన్న దేశాలు రాజకీయ కారణాలపై కోత విధిస్తున్నాయని బ్రిటిష్ విదేశ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి లార్డ్ బిలోగ్ అన్నారు.

చమురు సంక్షోభంవల్ల "ఆందోళనకరమైన పరిణామం"పై ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలిలో నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ ఆయన పెర్కొన్నారు.

చమురు ధరల పెరుగుదలవల్ల మరింత పేద పరిస్థితికి గురయే పేద దేశాలకు ఒక సమన్వయాత్మక పద్ధతిలో సహాయం అందజేసే యత్నాలు జరుగుతున్న సూచనలు లేవు. పొపడం విచారకరమని ఆయన అన్నారు.

చమురు ధరల హెచ్చింపువల్ల తత్ఫలితమైన తేల్లంపుల సమస్య స్వాతంత్ర్య సంక్షోభ రూపంతీసుకోకుండా నివారించవలసిన పక్షంలో పేద దేశాల పరిస్థితి మరింత దుర్భరం కాగలదని ఆయన చెప్పారు.

బీహార్ తరహా ఉద్యమాన్ని మొగ్గలోనే త్రుంచడానికి సాగర్ సదస్సు కృతనిశ్చయం

నాగార్జునసాగర్, జనవరి 9 (పి టి ఐ)

రాష్ట్రంలో జరుగుతున్న బీహార్‌తరహా ఉద్యమాన్ని మొగ్గలోనే త్రుంచడానికి భారీయెత్తున పకడ్బందీగా సమాలోచనలు జరుపుతున్నట్లు నాగార్జునసాగర్ రాజకీయ శిబిరంలో రాష్ట్రకాంగ్రెస్ నాయకులు వెల్లడించారు.

రాష్ట్రంలో వారోత్సవాలు, ఇటీవలే మాదుకోణాలు జరిగిన రాజకీయ శిబిరం నేడిక్కడ పరిసమాప్తి పొందింది.

నిన్నటి మొదటిరోజు పరిస్థితులు తమ కాంగ్రెసువాదిగా ఉంటూ ఈనాడు తిరిగి పాడుదారుగా అయారి పత్రికి పి తిమ్మారెడ్డి నాయకత్వంలో బీహార్ తరహా ఉద్యమం తలెత్తకుండా ఉండేలా యత్నాలు జరుగుతుండగా పర్యటన తీసుకోవడంలో ఏ మాత్రం ఆలస్యం ఉండరాదని శిబిరంలో నాయకులు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు పార్టీకి విధేయులుగా ఉంటున్న కాంగ్రెస్ నాయకులు పొంగిపొర్లుతున్న పెళ్ళి ఆక్రందన వ్యతిరేక ఉద్యమాలకు సరిలోర్వలేనివిధంగా పోటీ పడుతూ మొదలుకొని అయ పథకాలు అనుకూల ఫలితాలు ఇస్తాయని ఆశ సమాధానాలు తిప్పి పేడిక్కడికి తిరిగి వచ్చారు.

నిన్నటి శిబిరంలో మాట్లాడిన ఒక పార్లమెంటు సభ్యుడు శ్రీ సి పరమేశ్వర్ అయితే ఏ విధంగానైనా సరే మార్చి రేవు తల్లిలో ఎదుగుతున్న పార్టీపట్టు గెలవాలి కార్యక్రమాలకు పరిధి అంటే సుదీర్ఘ అంటే స్వల్పకాలిక పరిధిలో కాకుండా సూదూరాలకు గమ్యాలు పెట్టుకోవాలని సూచించారు.

పార్టీ కార్యక్రమాలు ప్రజాదరణ పొందేలా ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావుకు పరిపాలనాపరమైన సహకారం అందించాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

పార్టీ ఏ పిలుపు ఇస్తే దాన్ని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావుకు పరిపాలనాపరమైన సహకారం అందించాలని లోక్‌సభ అసెంబ్లీ నియోజకవర్గాలలోనూ పార్టీ కమిటీలేర్పరచడం స్థూలంగా ఈ పేర్కొనడం జరిగింది.

శిబిరం ముగిసివెళుతూ శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు తదితరులు నగరానికి బయల్దేరారు.

శ్రీ పి వి రాజు నేడు ఉర్దూ పాఠాలు ఉపయోగించుకోకుండా అనవసర పర్యటన తీసుకోవలసిన మీవారిదేవరాలవారి సమ్మతి పొందగలగడం పరిపాలనా పరమైన సమస్యా పరిష్కారాలకు పార్టీ పరమైన పిలుపులు ఇవ్వడం ఇవ్వడం ఇవ్వడం

పంచాంగం

శుక్రవారం - జనవరి 10

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సరం మాఘమాస కృష్ణ త్రయోదశీమధ్యాహ్నం గం. 12-34 నిం॥ వరకు తదుపరి చతుర్దశి జ్యేష్ఠ ఉదయం గం. 8-54నిం॥ వరకు. తర్వాత మూల నక్షత్రం సాయంకాలం గం. 5-32 నిం॥నుండి గం. 7-13 నిం॥ వరకు.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీక్యులేషన్‌కూ, శుభము.

మధ్యాహ్న సాయం సమయములు పనికొత్త ప్రయత్నములకూ శుభముకాదు. క్రిమికీటకాదిబాధ విషయములు బహిరంగ సభలు శుభప్రదములు నీయజాలవు.

వ్యాపారరంగము. నిండు బంగారముల స్థితులు. క్షేత్ర యథాతథముగా నుండును కూలికి, నూనె గింజలు దర తగ్గును. త్రిమ్మ. జనవరి దర తగ్గును.

ఆంధ్రభూమి

శుక్రవారం, జనవరి 10

తెరవెనక పెద్దలు

స్థానికోల్లులో ఈ వారం జరిగినది పేరుకు మాత్రమే ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య యోధుల మహాసభలు:- దాన్ని ఏర్పాటుచేసిన అసలుఉద్దేశ్యాలు వేరే ఉన్నాయి:- కొందరు ముఖ్యనాయకులు ఈ సభను ఇతరేతర ప్రయోజనాలకోసం బాహాటంగా వినియోగించుకున్నారు:- ఆ ముఖ్యనాయకులకు వాళ్ళ పెద్ద నాయకుల సహాయ సహకారాలు నిండుగాలభించాయి:- శ్రీ త్రత్తి శేషయ్య అనే స్వాతంత్ర్యయోధుడు ఆ సంగతి బాహాటంగా ప్రకటించారు:- రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలలో కొన్ని ముఠాలున్నాయి:- రాష్ట్రానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారు నాయకత్వం వహించడం వాళ్ళకు కంటుకంగా ఉన్నది:- స్వాతంత్ర్యయోధుల మహాసభ అనే ముసుగువేసుకొని వెంగళరావుగారి నాయకత్వంపైన అట్టకత్తులుదూశారు.

ఇటు నాగార్జునసాగర్‌లో రాష్ట్రకాంగ్రెస్ శిబిరం ఏర్పాటైన సమయంలోనే అటు పాలకొల్లులో సభపెట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కారుబాగారిని ఆహ్వానించారు కాని రాష్ట్ర కాంగ్రెస్ అధినాయకుని మాత్రం దూరంగా ఉంచారు. కేంద్ర హోంమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారినీ కాంగ్రెస్ జనరల్ హోంమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారినీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీ పి. వి. నరసింహారావుగారినీ ప్రత్యేకంగా ఆహ్వానించారు:- సభకు అధ్యక్షత వహించిన శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారి కుడిభుజం:- సభలో శ్రీ తిమ్మారెడ్డిగారు మాట్లాడిన ఉపన్యాసంచేస్తూ దేశంలో దట్టంగా అలముకున్న అవినీతిని తీవ్రంగా విమర్శించారు. అంతవరకు పరవాలేదు - నేడందరూ చేస్తున్నపనే అది.- ఆ పెన కేంద్రంలోను రాష్ట్రంలోనూ తలఎత్తిన "నియంతృత్వ ధోరణులను" తూర్పారబట్టారు నియంతృత్వాన్ని ఎదుర్కొనడానికి "పత్యామ్నాయ పద్ధతుల్ని" ఏర్పాటు చేసుకునే హక్కు ప్రజలకున్నదన్నారు ఈ మేరకు పెద విశేషం లేదు - శ్రీ తిమ్మారెడ్డిగారుమామూలుగా తన సహజ ధోరణిలో ప్రసంగించారు:- ప్రసంగంలో ఆయన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని సమర్థించడంకూడా వింతకాదు:- ఇటీవల కొంతకాలంనుండి తిమ్మారెడ్డిగారు ఈ ఉద్యమాన్ని బాహాటంగా బలపరుస్తున్నారు:- అందులో ఆశ్చర్యంలేదు కాని అలాంటి తిమ్మారెడ్డిగారు సౌరధ్యంవహించిన సభలో సాక్షాత్తూ కేంద్ర హోంమంత్రి కాంగ్రెస్‌జనరల్ సెక్రెటరీపట్లొనడంఅపూర్వం:- దాన్నిబట్టి వాళ్ల అంతరంగంలో ఏమున్నదో సులభంగా గ్రహించవచ్చును. కాంగ్రెస్ పార్టీకి "పలుశత్రువేన" జయప్రకాశ్‌గారిని తిమ్మారెడ్డిగారు బలపరుస్తూంటే పెద్దలకు పార్టీ క్రమశిక్షణలో నమ్మకం ఉంటే అంతటి సభలకు దూరంగా ఉంటారు:- కాని బ్రహ్మానంద రెడ్డిగారు పి. వి నరసింహారావుగారు ఉత్సాహంగా పాలకొలువెళ్ళి ఘనంగా ఉపన్యసించి తద్వారా పరోక్షంగా తిమ్మారెడ్డిగారిని ఆశీర్వదించారు:- ఉభయులలో ఏ ఒక్కరూ తిమ్మారెడ్డిగారి భావాలను బహిరంగంగా ఖండించలేదు:- వాటితో తమకు సంబంధంలేదని చెప్పలేదు:- బ్రహ్మానందరెడ్డిగారు పరోక్షంగా ఏదేదోమాట్లాడి రాజకీయబేధాభిప్రాయాలు సహజమేకాని వాటి ప్రకటనలో మాత్రం అందరూ నిగ్రహంవహించాలన్నారు:- కేంద్రహోంమంత్రి హోదాలో జె. పి ఉద్యమాన్ని అణచివేయడానికి చర్యలు తీసుకుంటున్న బ్రహ్మానందరెడ్డిగారు పాలకొల్లులో తిమ్మారెడ్డిగారిని పల్లెత్తుమాట అనకపోవడంలోని అంతరార్థమేమిటో తెలుస్తూనే ఉన్నదికదా! శ్రీ పి. వి. నరసింహారావుగారు అంతకంటే గడుసుగా పూర్తిగా మౌనం వహించారు:- మౌనం అర్ధాంగీకారమని పెద్దలనానుడి

ఇద్దరు మాజీముఖ్యమంత్రులు గడుసు ప్రవర్తన ఉద్దేశ్యాలేమిటో స్పష్టంగా తెలుస్తూనే ఉన్నాయి - శ్రీ వెంగళరావుగారి రాష్ట్రనాయకత్వాన్ని వాళ్లు ఇప్పటికి లోలోపల వ్యతిరేకిస్తున్నారు:- పైకి ఏమీ అనలేరు:- శ్రీ వెంగళరావుగారు తననాయకత్వాన్ని సుస్థిరం చేసుకొని ముందుకు సాగిపోతున్నారు:- ఆయనను బాహాటంగా వ్యతిరేకించడం కుదరదు:- అలాచేస్తే లేనిపోని చిక్కులువస్తాయికూడా వ్యవహారం బెడసికొట్టవచ్చును:- అంతేగాక ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారి తీవ్రకోపానికి గురికావడంఖాయం:- అంచేత ఇంకేమీచేయలేక బాటుమాటుగా ముఠాలను ఉసిగొల్పి వెంగళరావుగారిని చికాకుపరచడానికి ప్రయత్నిస్తున్నారు:- శ్రీవెంగళరావుగారి నాయకత్వాన్ని ఎదిరించడానికి సహేతుకమైన కారణం ఒక్కటి వారు చెప్పలేరు:- అసూయ ఒక్కటే కారణం:- దాన్ని పైకిచెప్పలేరు కదా! కడచిన నాలుగుసంవత్సరాలలోను మన రాష్ట్రం రాజకీయంగానూ, ఆర్థికంగానూ గాయపడడానికి ఎవరు ప్రముఖ కారకులో వాళ్ళే మళ్ళీ ఇప్పుడు వెంగళరావుగారి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు:- వాళ్ళకు తమ స్వప్రయోజనాలేకానిరాష్ట్ర శ్రేయస్సుఆక్కరలేదు:- వెంగళరావుగారు కుదటపడ ముందుకు సాగుతున్న కొద్దీవాళ్ళకుబాధగా ఉన్నది:- అసంతృప్తితో తిసుకుంటున్నకలగూరగంపముఠాల తోడ్పాటుతో రాష్ట్రంలో రాజకీయ సుస్థిరతను తిరిగి చెడగొట్టడానికి వ్యూహం పన్నుతున్నారు.- ముఠా రాజకీయాలతో ప్రజలు విసిగిపోయారనేదికూడా వాళ్ళుగమనించడంలేదు:- ఉన్నత స్థానాలలో కూర్చున్న పెద్దలు ఉన్నతంగా ఆలోచించడానికిబదులు అల్ప ప్రేరణలకు లొంగిపోతున్నారు వాళ్ళు ఎన్ని ఎత్తుగడలు వేసినా లాభంలేదు:- అంచేత ఇకనైనా సత్యంగా ఆలోచించడం నేర్చుకుని వెంగళరావుగారి నాయకత్వాన్ని సహృదయతతో అంగీకరించడం మంచిది.

గిరిజనులకు నవోదయం

గిరిజనులు దూరదృష్టితో సమాజంలోని వెనుకబడిన వర్గాలలో మరీ వెనుకబడిన వారనికి వెందిరవారు. అనేక కారణాలవల్ల శతాబ్దాల తరబడి వారు యితర ప్రపంచంతో సంబంధం లేకుండా అడవులలో ఒంటరిగా జీవిస్తున్నారు తత్ఫలితంగా సమాజంలోని యితర వర్గాలకూ గిరిజనులకూ, మధ్య పెద్ద అగాధం ఏర్పడింది. అందువల్ల తమ ప్రపంచంలో తామే నివసిస్తూ నాగరిక ప్రపంచంతో స్వల్పసంబంధాలేకుండా జీవించసాగారు.

1947లో స్వాతంత్ర్యం లభించడంతో సమాజంలోని యీదురదృష్టవంతులకు మారిన జీవితం ప్రారంభమైంది గిరిజనుల సత్వర అభివృద్ధికి మన రాజ్యాంగంలో తగిన అవకాశాలు కల్పించారు ఉదాహరణకు, "సమాజంలోని బలహీనవర్గాలకు ముఖ్యంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల ప్రజల విద్యావిషయక, ఆర్థిక పరమైన ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తూ వారిని స్వప్రయోజనాలకు వినియోగించుకోకుండాను అన్యాయాలకు గురికాకుండానూ చేస్తుంది" రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో పేర్కొన్నారు తదనుగుణంగా, యితర రాజ్యాంగ సూత్రాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి అనేక శాసనాలను చేయడంతోపాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు జరుపుతున్నది.

నూతన శకారంభం

ప్రథమ పంచవర్ష ప్రణాళికలోను, తర్వాత ప్రణాళికలలోను గిరిజన పరిక్షేమానికి అనేక కార్యక్రమాలు జరపడంతో గిరిజనులకు నూతనశకం ఆరంభమైంది. మొదటి పంచవర్ష ప్రణాళికలో గిరిజన ప్రాంతాలలో రూ. 118.72 లక్షల ఖర్చుతో కార్యక్రమాలు అమలు జరిపారు ఉన్నారు, అరకు, నరసంపేట పాడేరులలో నాలుగు బహుళార్థసాధక ప్రాజెక్టులను ప్రారంభించడంతో దీర్ఘకాలికమైన ప్రణాళికకు బాటి పలుకారం జరిగింది మూడవ పంచవర్ష ప్రణాళికాకాలంలో గిరిజన ప్రాంతాలలో 24 గిరిజన అభివృద్ధి బాకులను ఏర్పాటు చేయడంతో మరో ముందడుగు వేశారు.

తర్వాతి ప్రణాళికలో అభివృద్ధి గమనం మరింత వేగవంతంగా నడవింది. గిరిజన సంక్షేమానికి నిర్దేశించిన నిధులు రు. 118 52 లక్షలనుండి క్రమంగా ప్రణాళికలో రు 634 68 లక్షలకు పెరిగింది. దానికితోడు ఈ సాంఘిక సమస్యను మరింత ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించడానికి గిరిజన సహకార సంఘం ఆంధ్రప్రదేశ్ షెడ్యూలుకులాలు, షెడ్యూలు తెగలసహకార గృహనిర్మాణ సంస్థనుండి ప్రత్యేక సంస్థలను ఏర్పాటుచేశారు.

గిరిజనులకు ప్రధానమైన వృత్తివ్యవసాయం, గిరిజనులు తమ భూములను ఎంతో పొదుపుగా చూసుకుంటారు అయితే ఎంతో కాలంనుండి వారు నిరక్షర వ్యాపారస్థుల చేతుల్లో నలిగిపోతున్నారు. 1947 సంవత్సరం తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి సంక్షేమ రాజ్యస్థాపనకు అంకితమైన ప్రభుత్వం పెద్దఎత్తునసహాయ కార్యక్రమాలను అమలు జరపనారంభించింది ఇంతవరకు దాదాపు 11 లక్షల ఎకరాలభూమిని పేదలకు పంపిణీచేశారు ఈ భూములు ఇవ్వడంలో షెడ్యూలు కులాలు షెడ్యూలుతెగలవారికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు కౌలుదారు ముటాదారు, మాల్గుజారీవంటి మధ్యదళారీలను రద్దుచేశారు. గిరిజన ప్రాంతాలలో గిరిజన అభివృద్ధిబాకులను ఏర్పాటుచేయడంతో వ్యవసాయ అభివృద్ధికిఎక్కువ ప్రాధాన్యతనిస్తూ వరం జరిగింది.

నిటిపారుదల పథకాలు,

గడచిన రెండు ప్రణాళికల కార్యక్రమాలలో గిరిజన ప్రాంతాలలో చిన్నతరహానీటి పారుదల పనులపై ప్రత్యేక శ్రద్ధవహించారు విశాఖపట్నంజిల్లా గిరిజన అభివృద్ధి బాకులలోని తాజంగి రిజర్వాయరు ద్వారా దాదాపు 1000 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం లభిస్తున్నది. శ్రీకాకుళం జిల్లాలో చిన్న చిన్న వెంచేరులనుండి నీటిని గిరిజన ప్రాంతాలకు మళ్ళిస్తున్నారు. ఖమ్మం పశ్చిమగోదావరి వరంగలు ఆదిలాబాదు జిల్లాలలోని మెట్టప్రాంతాలలో పెద్దఎత్తున సేద్యపు నీటిబావుల తవ్వకం, చెరువుల నిర్మాణం తదితరు సేద్యపు నీటిపారుదల సౌకర్యానికి దోహదమౌతుంది. సరస్సులనుండి పదునుండి నీరును తోడడానికి అవసరమైన పంపుసెట్లు విద్యుచ్ఛక్తి మోటారు డీజిల్ ఇంజనులను గిరిజన సంక్షేమశాఖవారు సరఫరా చేస్తున్నారు. గిరిజన అభివృద్ధి సంస్థవారు శ్రీకాకుళం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో 18 చిన్నతరహా నీటిపారుదల పనులు, 268 సేద్యపు నీటిబావుల తవ్వకం పనులను తుదుకుగా కొనసాగిస్తున్నది గిరిజన అభివృద్ధి బాకులవారు 82.069 ఎకరాల భూమిని సాగులోకి తెచ్చారు.

పరిశ్రమలు

గిరిజన కార్పొరేషన్‌వారు గిరిజన ప్రాంతాలలో ఉపాధితో కూడిన పొసెసింగ్ యూనిట్లను నెలకొల్పారు. అడాకుల కుటు కేంద్రాలు, మైరోబొలాన్ క్రషింగ్ పాటు మొదలైనవాటిలో గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు వివిధ గిరిజన అభివృద్ధి బాకులలోని శిక్షణాయుతమైన ఉత్పత్తి కేంద్రాలలో వడ్రంగం కుమ్మరి వేత మొదలైన వృత్తులలో గిరిజనులకు తమ కాళ్ళపై తాము నిలబడడానికి శిక్షణ యిస్తున్నారు. గిరిజన అరిక వ్యవస్థలో ప్రైవేటు వ్యాపారస్థులు నదీ వ్యాపారస్థులను తొలగించడానికి సహకార వ్యవస్థ బాగా ఉపయోగపడుతున్నది వ్యవసాయ పరపతి సంఘాలు, అటవీ విషయాల సహకార సంఘాలు, మార్కెటింగ్, సంఘాలు, స్టోర్స్‌వంటి 278 వివిధసహకార సంఘాలు గిరిజనుల అవసరాలను తీరుస్తున్నాయి 1966లో విశాఖపట్నంలో గిరిజన సహకార కార్పొరేషన్ ఏర్పాటుకావడంతో సహకార, మార్కెటింగ్ వ్యవస్థలో నూతన అధ్యాయం ప్రారంభమైంది ఈ కార్పొరేషన్ వారు గిరిజనులనుండి అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయడంతోపాటు వారికి నిత్యజీవిత వస్తువులను సరసమైన ధరలకు సరఫరా చేస్తున్నారు. రాష్ట్రంలోని 16 జిల్లాలో 80మార్కెటింగ్ సంఘాలు, 811 డబ్ల్యు. ఎస్ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

విద్యాభివృద్ధి

గిరిజనులను అభివృద్ధి మార్గంలో పయనింపజేయడానికి విద్య ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆశ్రమ పాఠశాలల సంఖ్యను త్వరితగతిని ఎక్కువ చేస్తున్నారు ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు 255 ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి వాటికి తోడు 291 హాస్టళ్ళలో 12 771 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారు ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్పులతోవాటు గిరిజన బాలబాలికలకు పుస్తకాలు, దుస్తులు మొదలైనవాటిని ఉచితంగా సరఫరా చేస్తున్నారు గిరిజన సంక్షేమశాఖ నిరంతరం కృషి ఫలితంగా ఉన్నతస్థాయిగల విద్యాసంస్థలలో సహితం గిరిజన విద్యార్థులకు ప్రవేశం లభిస్తున్నది పబ్లిక్ పాఠశాలలు సైనిక పాఠశాలలలో వారికి సీట్లు రిజర్వు చేస్తున్నారు

అనేక కారణాలవల్ల గిరిజన ప్రాంతాలలో జీవన పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయి అందువల్ల మారుతున్నవారి జీవనపరిస్థితులకు అనుగుణంగా ఉత్తమ జీవన విధానాలు వారి అవసరం 1062 గిరిజన కుటుంబాలకు అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాసం కల్పించడానికి 28 గృహవసతి, భూమి కాలనైజేషన్ పథకాలను గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటు చేసింది దానికితోడు ఆంధ్రప్రదేశ్ షెడ్యూలుకులాలు, షెడ్యూలు తెగల సహకార గృహనిర్మాణసంస్థ పెద్దఎత్తున ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టింది రాష్ట్రంలో నిర్మించబడిన 55,046 ఇండ్లలో 5946 యిండ్లు గిరిజనులకు చెందినవి ఉన్నాయి

ఈ సౌకర్యాల కల్పన ద్వారా గిరిజనులకు నవోదయం ప్రారంభమైంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వారు కూడా మారుతున్నారు వచ్చే సంవత్సరాలలో వారు నాగరిక ప్రపంచానికి తమ వస్తు కృషిని కొనసాగిస్తారని ఆశించవచ్చు

అభివృద్ధ కృషిలో ఇండియా తోడ్పాటుకు బహరీన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 9 (పి.టి.ఐ.)

ఇంజనీర్లు మొదలైన వారిని పంపడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని లభింపజేయడం ద్వారాను, బసుమతి బియ్యం, చెక్కెర తదితర పలు పదార్థాలను సరఫరా చేయడంద్వారానూ తమ దేశాభివృద్ధి పథకాల అమలులో తోడ్పడవలసిందని భారత ప్రభుత్వానికి బహరీన్ విజ్ఞప్తి చేసింది

భారత నాయకులతో సంప్రదింపులు జరిపేనిమిత్తం ఇక్కడికువచ్చిన బహరీన్ విదేశాంగ మంత్రి షేక్ మహమ్మద్‌బిన్ ముబారిక్ అల్‌ఖలీఫా నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పై విషయం చెప్పారు

ఉభయ దేశాలమధ్య సాంస్కృతిక ఒప్పందంపై నిన్న సంతకాలు జరిగాయి ఇంజనీర్లు మొదలైన సాంకేతిక నిపుణులు బహరీన్ పంపడానికి సంబంధించిన ఒప్పందంపై భారతీయబృందం ఆ దేశం సందర్శించిన అనంతరం సంతకాలు జరగవచ్చని ఖలీఫాసూచనప్రాయంగాతెల్పారు

బహరీన్‌కు ఏయే వస్తువులను ఎగుమతి చేసే అవకాశంఉన్నదో పరిశీలించే నిమిత్తం కొద్ది రోజులలో భారతీయ వాణిజ్య బృందం ఆదేశం సందర్శించనున్నది.

అంతరాతీయ సమస్యలకు సంబంధించి మాత్రం తాను మాటాడడంకంటె అనుభవజ్ఞులైన భారతీయవాయకులు చెప్పితే విన్నానని, అయితే దర్శనం పలప్రతమైనాయని ఆ దర్శనవల్ల ఎంతో లాభపడ్డానని ఖలీఫా చెప్పారు.

హిందూ మహాసముద్ర ప్రాంత దేశం కాబట్టి సహజంగానే ఆ ప్రాంత సమస్యలు దర్శనంలో ప్రస్తావనకు వచ్చింది.

జూలాజికల్ క్లబ్‌లో 12 న శునక ప్రదర్శన

హైదరాబాద్, జనవరి 9 (పి.టి.ఐ.)

సికిందరాబాద్‌లోని జూలాజికల్ క్లబ్‌లో ఈ నెల 12వ తేదీన కెనెల్‌క్లబ్ (జూలియర్స్) ఏర్పాటుచేసే శునక ప్రదర్శనకు రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకట్రామిరెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి వెంకట్రామిరెడ్డి బహుమతులు అందజేస్తారు.

చమన్ రిక్రియేషన్ క్లబ్‌పై దాడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9

గోలిగూడాలోని చమన్ రిక్రియేషన్ క్లబ్‌పై నగరపోలీసు విన్న ఆకస్మికదాడి జరిపి 16 గురిని అరెస్టు చేసింది. 867 రూపాయల నగదును స్వాధీనపరచుకున్నది అరెస్టుచేయబడిన వ్యక్తులను నేడు నాంపల్లి మెట్రోపాలిటన్ మెజిస్ట్రేటు ముందు హాజరు పరచారు వారికి రాష్ట్ర జూద చట్టాన్ని అనుసరించి జరిమానా విధించారు.

హుసేనాబాద్‌లో ప్రత్యర్థి వర్గాలమధ్య ఘర్షణ ఒకని మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9

నల్లగొండజిల్లా హుసేనాబాద్‌లో ముఠాతగాదాలకు అదివారంనాడు జరిగిన ఘర్షణలో ఒకవ్యక్తి మరణించాడు. ఏడుగురు గాయపడ్డారు.

శ్రీ పి. ఇంద్రసేనారెడ్డి మరి 20మంది ఆదివారంనాడు కె దామోదర రెడ్డి ఆయన వర్గంపై లాఠీలతో గొడ్డళ్ళతో చేసిన దాడిలో నాగిరెడ్డి సుబ్బయ్య అను వ్యక్తి గాయపడగా అనుపతికి తీసుకొనివెడుతుండగా దారిలోనే మరణించాడని కె దామోదరరెడ్డి మరి ఇద్దరు తీవ్రంగా గాయపడినారనీ ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారాన్ని బట్టి తెలిసినది

శ్రీ పి ఇంద్రసేనారెడ్డి, శ్రీ కె దామోదర్ రెడ్డి ఉభయులు కాంగ్రెస్ నాయకులే అయితే దామోదరరెడ్డి ముఠా దేవి.పు సహించలేక ఇంద్రసేనారెడ్డి వర్గం ఇప్పుడు దాడి చేసిందని తెలిసింది.

నగరంలోనేడు

సాయంత్రం 6 గంటలకు ఆంధ్ర పౌర స్వత పరిషత్తులో ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ వారికోత్సవం జరుగుతుంది. అకాడమీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారు

* * *

సికింద్రాబాద్‌లోని గీతాభవనంలో సాయంత్రం 6.30 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీమ దామోదరం ఉపన్యాస కార్యక్రమం జరుగుతుంది. ఉపన్యాసకులు శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి.

* * *

సాయంత్రం 6 గంటలకు పెన్షనర్లలో రాష్ట్ర సమాచార శాఖామంత్రి శ్రీ పి రంగారెడ్డి పబ్లిక్ రిలేషన్స్ సేవేక మెంబర్ ఇన్‌స్టిట్యూట్ రాష్ట్రశాఖకు ప్రారంభోత్సవం చేస్తారు. ఈకార్యక్రమానికి ఇతర రాష్ట్రంనుండి కొందరు ప్రతినిధులు హాజరవుతున్నారు

ధాన్యం ఉత్పత్తిని పెంచాలని రైతులకు రెవిన్యూమంత్రి సలహా

సంగారెడ్డి జనవరి 9

రెవిన్యూ మంత్రి పి నరసారెడ్డి సిద్దిపేటలో రెవిడానికి ప్రారంభోత్సవం చేశారు మాజీ మంత్రి ఎ. మదన్‌మోహన్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మిల్లునుండి రైతులు నుండి దాదాపు 20 వేల క్వింటాళ్ల బియ్యం వరిధాన్యం వసూలయినది

రైతులు పరుత్వం పెంచిన భూమికి తమ అమోదాన్ని తెలుపడమేకాక లెవిదాన్యాన్ని సంతోషంగా ఇస్తున్నందుకు మంత్రి నర్సారెడ్డి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు అభివృద్ధి నిరోధక పాలసీలకు భిన్నంగా రైతుల సంక్షేమం కాలాని ఆయన సలహా ఇచ్చారు జిల్లా కలెక్టర్ మహమూద్ అలీ జిల్లా రెవిన్యూ అధికారి హనోహరన్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎస్ ఎం ఇస్మాల్ ఇక్బాల్ అహ్మద్, బి. డి. ఒ మహమ్మద్‌ఖాన్‌వారు శాసనసభ్యుడు ఎస్. రామచంద్రారెడ్డి. పంచాయతీసమితి అధ్యక్షులు వెంకట్ గోపాల్‌రెడ్డి ఇతర అధికారులు అనధికారుల మంత్రికి స్వాగతం చెప్పారు

మార్కెట్ కమిటి చైర్మెన్ అడ్వొకేట్ అయిన కె నాగభూషణం స్వాగతం పలుకుతూ రైతులు ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచాలని రెవిన్యూ మంత్రి సలహా ఇచ్చారు దేశాన్ని అభివృద్ధి పరచడానికి పెద్ద పాత్రికులను అమలు పరుస్తూ పరుత్వం ఎక్కువ ఉత్పత్తి చేయవలసి వస్తున్నదని ఇందిరాగాంధీ పోలీసు విధానాలను ప్రజలు బలపరుచుకుంటారు మంత్రి కోరారు

ఎనిమిది గ్రామాలలోని మూడువందల మందికి మంత్రి 819 ఎకరాలకు సంబంధించిన పట్టాసర్టిఫికెట్లను హరిజనులకు 11 ఎకరాల 28 గుంటల ఇండ్ల స్థలాలను మంత్రి పంచారు తదనంతరం, అమ్మంపల్లి లోని సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాన్ని మంత్రి సందర్శించారు యువజన కాంగ్రెస్ స్థానిక కాంగ్రెస్‌కార్యకర్తల సమావేశంలో పసంగించిన తర్వాత రెవిన్యూ మంత్రి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు

సిద్ధిపేటలో సమితి భవనానికి శంకుస్థాపన

సంగారెడ్డి, జనవరి 9

సిద్ధిపేటలో పంచాయతీ సమితి భవనానికి పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు ఇటీవల శంకుస్థాపన చేశారు

శ్రీ లక్ష్మణదాసు ఈ సభలో ప్రసంగిస్తూ పంచాయితీ సంస్థల పనులను అభివృద్ధి పరచి, ప్రజలకుకావలసినవన్నీ సదుపాయాలు కల్పించాలని ఆయన ఈ సంస్థల అధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి నర్సింహారెడ్డి సభకుఅధ్యక్షత వహించారు

సమితి అధ్యక్షుడు శ్రీ వెంకట గోపాల్‌రెడ్డి ఉపాధ్యక్షుడు శ్రీ ఎమ్ కె మొహినొద్దీన్ శాసన సభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి సభలో ప్రసంగించారు.

సంగనూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన ప్రారంభోత్సవం

సంగారెడ్డి, జనవరి 9

సిద్ధిపేట సమితిలోని సంగనూరు గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు

ఈ భవనాన్ని 40 వేల రూపాయిలు ఖర్చుతో నిర్మించారు. వీటిలో 10 వేల రూపాయలను ప్రజలు విరాళంగాఇచ్చారు.

శ్రీ లక్ష్మణదాసు ఈ సభలో 126 మంది పేదలకు భూముల పట్టాలను పంచిపెట్టారు

శాసన సభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటగోపాల్ రెడ్డి తొలుత స్వాగతం చెప్పుతూ, సమితిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మందులు సరఫరా చేయడానికై ఎక్కువ నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.

11నుండి పశ్చిమాసియాలో భారత పారిశ్రామిక వేత్తల పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 9 (పి.టి.ఐ.)

భారత వాణిజ్య, పారిశ్రామికమండలి అధ్యక్షుడు శ్రీ కె. కె. బిర్లా వాయకత్వాన ఏడుగురు సభ్యులుగల ఉన్నతస్థాయి పారిశ్రామిక వేత్తల ప్రతినిధివర్గం ఈ నెల 11నుండి పశ్చిమాసియా దేశాలలో పర్యటిస్తుంది

వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షుడు ప్రభుత్వ సహకారంతో పర్యటిస్తున్న ఈ ప్రతినిధివర్గం తమకు ఉత్పత్తి చేసే బహరీన్ ఇరాక్, కువైట్, ఒమన్, కతార్ సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్సులో పర్యటిస్తుంది

సంయుక్తంగా పరిశీలన సాధనకు ఉభయపక్షాలమధ్య వాణిజ్యాభివృద్ధికి, పరస్పర సహకార సంఘాల ఏర్పాటుకు గల అవకాశాల పరిశీలనకు ఈ ప్రతినిధివర్గం పశ్చిమాసియాదేశాలలో పర్యటిస్తుంది

పశ్చిమాసియాలోని వర్తక, వాణిజ్య సంస్థలతో ఈ ప్రతినిధివర్గం సంబంధాలు పెట్టుకుంటుంది

రాష్ట్రపతి విమర్శ

(1వ పేజీ తరువాయి)

సంబంధించిన వర్గాల సంక్షేమ ట్రస్టు సొసైటి అధ్యక్షుడు, పెప్సుకానికి పదు రక్షణ శాఖ, మధ్య ప్రదేశ్ ఆంతరంగిక మంత్రి శ్రీ ఎన్. ఎస్ ముషన్ మాట్లాడుతూ వ్యవసాయ వివయాలపై ఇంకా కొన్ని పుస్తకాలను ప్రచురించదలచినట్లు చెప్పారు

దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్యక్రమాలలో అభివృద్ధిసాధనకై తమ ట్రస్టుసొసైటి వివిధ రాష్ట్రాల ముఖ్యపట్టణాలలోనూ తమ కార్యాలయాలు భవనాలను నిర్మించుకొనే యోచన ఉన్నదని అయన చెప్పారు.

నగరంలో 18నుండి సహకారబ్యాంకు సిబ్బంది సమావేశాలు

హైదరాబాద్, జనవరి 9 (హి.స.)

రాష్ట్రంలోని సహకారబ్యాంకుల ఉద్యోగుల సమస్యలు పరుత్వం బ్యాంకు యాజమాన్యం కార్మికవర్గాల నలగడానికిచేసే యత్నాలు తదితర ద్వైపాక్షిక చర్చలు తదితర మొదలైన సమస్యలు చర్చించేందుకు ఆంధ్రప్రదేశ్ బ్యాంకుఉద్యోగుల ఆరనెబేషన్ ద్వితీయ ద్వైవార్షిక సమావేశాలు ఈనెల 18, 19తేదీలలో ఇక్కడజరగబోతున్నాయి.

తీర్మానాలలో జరుగనున్న ఈ సమావేశాలను బ్యాంక్‌వర్కర్ జాతీయ వ్యవస్థ ప్రధానకార్యదర్శి శ్రీ ఎ ఎమ్ పురానిక్ ప్రారంభిస్తారు. సిండికేట్‌బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ వి. ఎస్ మహమ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు

జమ్మికుంటలో షెడ్యూల్డు కులాల విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు

జమ్మికుంట జనవరి 9

జమ్మికుంటలో ఆదర్శ కళాశాల షెడ్యూలు కులాల విద్యార్థుల హా

సంస్మరణ

కిందటి సంవత్సరం ఇదే రోజున మమ్మలను విడి వెళిన మా తండ్రి శ్రీ మాగంటి సుబ్బారావుగారి ఆత్మ శాంతికై నడచు మాదాటలో ఎంవుడు వారి బంధుమిత్ర సపరివారము యొక్క ఆదరాభిమానములు, ఆశీస్సులు నిండి ఉండాలని ప్రార్థించుచున్నాము.

ఇట్లు

మాగంటి రామచంద్రరావు కుమారుడు

" కాంతి శ్రీ
" శుభ శ్రీ | కుమార్తెలు
" సత్య శ్రీ

DBR MILLS

ది దివాన్ బహదూర్ రాంగోపాల్ మిల్స్ లిమిటెడ్
కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 640-బి ప్రకారం

నోటీసు

30-6-1974 తేదీతో అంతమైన సంవత్సరానికి కంపెనీ డైరక్టరు మెస్సర్ శ్రీ లాల్ పిట్టీ మరియు శ్రీ కె వెంగళరెడ్డి, ఇరువురికి కంపెనీచే అమలు పరచబడిన డిబెంచర్ ట్రస్టీడీడ్ పొరిజన్ల కింద డిబెంచర్ ట్రస్టీ ఫీజుద్వారా రు 1000/- అను చెల్లించుటకు కేంద్ర ప్రభుత్వ అనుమతికై కంపెనీల చట్టం సెక్షన్ 310 ప్రకారం డిపార్టుమెంట్ ఆఫ్ కంపెనీ అఫైర్స్, మినిస్ట్రీ ఆఫ్ లా, జస్టిస్ అండ్ కంపెనీ అఫైర్స్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా శాస్త్రి భవన్ (5వ అంతస్తు 'ఎ' వింగ్), డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రోడ్, న్యూఢిల్లీ-1 కు దరఖాస్తు పంపబడుతున్నదని ఇందుమూలంగా ప్రకటించడమైనది పైదరఖాస్తుకు సంబంధించి ఎవ్వరికైనా ఆక్షేపణలున్నయెడల అట్టివారిని కంపెనీకి ఒక కాపీని పంపుతూ, డిపార్టుమెంట్ ఆఫ్ కంపెనీ అఫైర్స్ మినిస్ట్రీ ఆఫ్ లా, జస్టిస్ అండ్ కంపెనీ అఫైర్స్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా శాస్త్రి భవన్ (5వ అంతస్తు 'ఎ' వింగ్), డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రోడ్, న్యూఢిల్లీ-1 చిరునామాకు పంపవలెను

బి ఎస్. మెహతా
సెక్రటరీ
ది దివాన్ బహదూర్ రాంగోపాల్ మిల్స్ లిమిటెడ్

1-2-680, ఎల్బీగూడ
హైదరాబాదు-అం.ప్ర

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్

సూపరింటెండింగ్ ఇంజనీరు/పబ్లిక్ హెల్త్ కార్యాలయము
వాటర్ వర్క్స్ సర్కిల్ పి. నెం. 6-2-912
శోభరతాబాదు, హైదరాబాదు-500004 (అం. ప్ర)

చిట్ టెండరు ప్రకటన నెం. 27

తేది 16-12-1974

దిగువ తెల్పిన పనులకు ఎల్.ఎస్ కాంట్రాక్టు పద్ధతిపై రిజిస్టరైన కాంట్రాక్టర్ల నుండి లేదా ప్రముఖ వీరమల నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.హెచ్./వాటర్ వర్క్స్ సర్కిల్, హైదరాబాదువారిచే 31-1-1975వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటల వరకు సీలువేయబడిన టెండర్లు హైదరాబాదు, శోభరతాబాదులో గల వారి కార్యాలయంలో స్వీకరించబడును.

పని పేరు	ధరావతు పైకం	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/పి.హెచ్	టెండరు షెడ్యూల్ అరిదు	కాంట్రాక్టు గడువు
1. సుందిరా బ్యారేజి వద్ద హూరిజంట్రోల్ మార్గంలో హెడ్. టి. ఆఫ్ లోడ్ బావితో 2000 కెవి/11 కెవి/6.6. కెవి బాడ్-డోర్ టెన్సఫార్మర్ టాన్స్ఫార్మర్లు 3 నం. సరఫరా	రు. 17000/-	హైదరాబాదు వాటర్ వర్క్స్ డివిజన్ నెం 4 హైదరాబాదు	రు. 61.50	3 నెలల

2. టెండర్లు అదేరోజున సాయంత్రం 4.00 గంటలకు (ఐఎస్టి) సూపరింటెండింగ్ ఇంజనీరు/పిహెచ్, వాటర్ వర్క్స్ సర్కిల్ లేదా వారు నామినీ చే తెరువబడును.

3. టెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తులు చలానులతోపాటుగా 17-1-1975 వ తేదీ వరకు స్వీకరింపబడును

4. టెండరు డాక్యుమెంట్లను సూపరింటెండింగ్ ఇంజనీర్/పి హెచ్, వాటర్ వర్క్స్ సర్కిల్, హైదరాబాదు కార్యాలయమునుండి 22-1-1975 నుండి 24-1-1975 వరకు (రెండు రోజులు శెలవుదినాలు) పనిచేయు రోజులలో కార్యాలయపు వేళలో పైన తెల్పిన టెండరు షెడ్యూళ్ళ అరిదుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు/పి హెచ్ హైదరాబాదు వాటర్ వర్క్స్ డివిజన్ నెం 4 హైదరాబాదు పేరిట హెడ్ "ఎం హెడ్ 882-క్యాపిటల్ రెమిటెన్సెస్ అడ్వాన్సులు III అదర్ రెమిటెన్సెస్ అడ్వాన్సులు పి డబ్ల్యు డి ఐటమ్స్ అడ్వాన్సులు" ఖాతాకు చెల్లించి పొందిన చలానాను దరఖాస్తుతో జతపర్చి పంపిపొందవచ్చును. ఈ పైకం ఎట్టి పరిస్థితులలోనూ వాపసు చేయబడదు

5. అంపకంగా వచ్చిన టెండర్లు లేదా దరావతు పైకం చలానాలు లేకుండా వచ్చినవి తిరస్కరింపబడును దరావతు పైకాన్ని బిఆర్బీలో లేదా సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో "హెడ్ ఆఫ్ కెడిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్-(బి) డిపాజిట్ వాట్ జేరింగ్ ఇంటర్స్ట్ 848 సివిల్ డిపాజిట్ పి డబ్ల్యు డి డిపాజిట్స్" ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు/పి హెచ్ హైదరాబాదు వాటర్ వర్క్స్ డివిజన్ నెం 4 పేరిట చెల్లించి మరియు చలానాలు మా తమే అంతర్భాగంపాలి దరావతు పైకంను తరవ్వినోట్లలోనూ లేదా సెక్యూరిటీలు కలిపున్నట్ల చెక్కులు లేదా డిమాండ్ డ్రాఫులు లేదా తక్కువ డిపాజిట్లలో టెండర్ వెంట వచ్చిన పూర్తిగా తిరస్కరింపబడును.

6. టెండరుదారు తమ రేట్లను అక్షరాలలోనూ మరియు అంకెలలోనూ పేర్కొనాలి వారు పని ఐటముకు మొత్తాన్నికూడా పేర్కొనాలి.

7. టెండరు వెంట సరైన ఇన్కమ్టాక్స్ అధికారులనుండి పొందిన ఇన్కమ్ టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్టును జతపర్చిపంపాలి

8. ఎట్టికారణం చూపకుండా ఏ టెండరూ లేదా అన్ని టెండరను తిరస్కరించుటకు హక్కు సూపరింటెండింగ్ ఇంజనీరు/పి హెచ్ వాటర్ వర్క్స్ సర్కిల్ హైదరాబాదుకు గలదు

9. టెండరు షెడ్యూళ్ళకై పంపేదరఖాస్తుల వెంట టెండర్లు దిగువ సమాచారాన్ని పొందువర్చాలి:- i II కి గురితి లేదా పెగా తరగతులలో కంట్రాక్టుగా పనిచేసినట్లు ఉత్తర్వుకాపీ ii గత 2 సంవత్సరాలలో ఈ డిపార్టుమెంట్ లో చేసినట్లు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే ధృవపర్చబడిన పనుల జాబితా.

10. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడవు కాని సూపరింటెండింగ్ ఇంజనీరు/పి హెచ్ వాటర్ వర్క్స్ సర్కిల్ కార్యాలయమునుండి మాత్రమే పొందవచ్చును.

సం/- పి రామయ్య నాయుడు
సూపరింటెండింగ్ ఇంజనీరు/పి హెచ్
వాటర్ వర్క్స్ సర్కిల్, హైదరాబాదు (అం.ప్ర)

(DIPR/29/CL)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సాంకేతిక విద్యాశాఖ
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు-500001

టెండరు ప్రకటన

హైదరాబాదు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో లభ్యమయ్యే సుమారు 8 నుండి 4 టన్నుల బరువుగల బరన్ స్క్రాప్‌ను అమ్ముటకు 27-1-1975 వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటల వరకు సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింప బడుచున్నవి. అసక్తి గల టెండరర్లు ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు నుండి పని చేయు ఏరోజైనా కార్యాలయపు వేళల్లో ఇతర వివరాలను పొందవచ్చును.

టెండర్లు అదే రోజున ప్రిన్సిపాల్ గవర్నమెంటు పాలిటెక్నిక్, మసాబ్ ట్యాంక్, హైదరాబాదు కార్యాలయములో సాయంత్రం 4.00 గంటలకు ఆ సమయంలో హాజరయ్యే టెండరుదార్ల లేదా వారి అమోదిత ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

ధరావతు పైకం రు 100/- లను రొకంగా ప్రిన్సిపాల్ గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాదు కార్యాలయంలో చెల్లించి సదరు రసీదును టెండరు వెంట జతపర్చాలి. గెలుపొందని టెండరుదార్లకు ధరావతు పైకం అదే రోజున వాపసు చేయబడును మరియు గెలుపొందిన టెండరుదారుకు సంబంధించి ధరావతు పైకం రు 100/- టెండరు పైకం చెల్లింపునకు సరిచేయబడును ఎవరి అధీనంలో సంపబడుతుందో సదరు టెండరరు, టెండరు సెటిల్‌మెంటు తదుపరి ఒక వారంలోగా పూర్తి పైకాన్ని చెల్లించి పాలిటెక్నిక్ ఆవరణ నుండి స్క్రాప్‌ను తీసుకొని వెళ్ళాలి ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరు కైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు హక్కు ప్రిన్సిపాల్‌కు గలదు.

సాంకేతిక విద్యాశాఖ డైరక్టరు
ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు-500001
ప్రదేశం: హైదరాబాదు
తేదీ: 27-12-1974

(DIPR/5/CL)

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

తంతి తపాలా శాఖ

హైదరాబాదు సికింద్రాబాద్‌లో టెలికమ్యూనికేషన్ భవనములో కాంట్రాక్టరుకు ఇరువైపుల గోడలపై సాదా ఎ. సి. షీట్ పారిపన్‌ను ఏర్పాటుచేయుటకు 22-1-75 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్ (పి అండ్ టి), ఇంటి నెం. 3-4-847 బర్కత్‌పురా, హైదరాబాదు-500027 వారు టెండరు కోరబడుచున్నవి అంచనాధరరు. రు. 69,906/-గడువు: 3 నెలలు. నిబంధనలు మరియు టెండరు ఫారాలను 21-1-75 వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలవరకు రు. 5/- మరియు 3 1/4% సేల్స్‌టాక్స్‌ను చెల్లించి పస్తుత ఒరిజినల్ ఇన్కమ్‌టాక్స్ సర్టిఫికేట్ మరియు ఎస్ లిస్టుమెంటు జాబితాను చూపించి పొందవచ్చును వివరాలకు 15-1-75వ తేదీ ఇండియన్ టేడ్ జర్నల్ చూడవచ్చును

davp-710(691)/74

పొంగల్ మరియు సంక్రాంతి పండుగలకు
ప్రతిరోజు క్రొత్త స్టాకు వస్తున్నది!
మిల్లు రేటుకు మేలైన చీరెలు ఖరీదు చేయండి!
మార్కెట్ రేటుకంటే తక్కువ!

అఖిలభారత చీరెలఎగ్జిబిషన్
అఖిల భారత చీరెల తయారీదార్ల గొప్ప సంచార యూనిట్

వేళలు:- ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు (మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు లంచ్ విరామం) వారపు సెలవు లేదు
ప్రదేశం:- నియో మైసూర్ కేఫ్ కాంపౌండ్
నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్
గమనిక: అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన, హైదరాబాద్‌లో మా స్టాల్ లేదు

గొప్ప క్లియరెన్స్ అమ్మకం!
ఎన్నుకొనేరకాలపై 10 నుండి 25% వరకు
* చీరెలు * సూటింగులు * షర్టింగులు
* ప్రింట్లు * డ్రెస్ మెటీరియల్స్
విచ్చేయండి:
త్రివేణి
(స్పాన్ మరియు కోర్లామిల్స్ ప్రత్యేకింపబడిన పో రూమ్)
విజయ్ టెక్స్‌టైల్ ఏజన్సీస్
షాప్ నెం. 7, ఎం. సి. హెచ్. బిల్డింగ్,
కోఠి బస్‌స్టాండ్, హైదరాబాద్.

(B.A.P.)

సెల్ఫ్ ప్రైమింగ్ సెంట్రిఫెటల్ పంపింగ్ సెట్
వీటి నిలవర రిసర్వాయిర్లందు మరియు బహిరంగ బావులయందు ఉపయోగానికి, పెట్రోల్, పారాఫిన్ మరియు తదితర ద్రావములను పంపు చేయుటకు కూడ. ప్రత్యేక బ్రాంచ్ ఇంపెల్లర్స్ ఏళ్ళ తరబడి నిరాటంక సేవను సమకూర్చును.



పంపులు వాస్ప్
ప్రతీ పనికి

వాటర్ సప్లయి స్పెషలిస్ట్స్ ప్రై. లి.

OWS104 TL.

పోస్టుబాక్స్ నెం: 1514, 7-2-200/1, గాన్‌మండిరోడ్,
పికెంధరాబాద్-500008 (అం. ప్ర.)

విచ్చేయండి!
అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం
హైదరాబాదు
1975 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు
నేడు స్త్రీలరోజు
ఎగ్జిబిషన్ లో స్త్రీలకు మాత్రమే ప్రవేశం గలదు
తదుపరి స్త్రీలరోజు 28-1-75
రేపు: ఎగ్జిబిషన్‌క్లబ్‌లో రాత్రి 9.00 గంటలకు
శ్రీ అజీజ్ అహమద్‌ఖాన్ వరిసిటే బజాలి

ఉబ్బస రోగులకు శుభవార్త

ఆంధ్ర దేశమంతటా పేరు పొందిన పెనుగొండ వైద్యులు లయన్ డాక్టర్ టి వి నరసింహారావు. మా కోరిక పై ఉబ్బస వ్యాధి బాధితులకొరకు మన పటణమునకు వచ్చియున్నారు. కావున ఈ సదవకాశాన్ని వినియోగించుకొన కోరుచున్నాము 9-1-75 నుండి 12-1-75 వరకు మాత్రమే వీరు ఇక్కడ వుంటారు.

చిరునామా:- మినర్వా లాడ్జ్ ఫోను: 38015 (గాయత్రి భవన్ మేడ పైన) హిమాయత్ నగర్, హైదరాబాద్.

సంప్రదించుచోటలు:- ఉదయం 8 నుండి 11 వరకు సాయంత్రం 4 నుండి 8 వరకు
ఆదివారాలలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు

ఇట్లు
మొషిన్ హుస్సేన్
హోటల్ రాజారాణి హిమాయత్ నగర్

పోస్టు ద్వారా హిందీ నేర్చుకోండి

ఆఖరుతేది 1975 ఫిబ్రవరి 15 వరకు పొడిగింపబడినది

కేంద్ర హిందీ డైరక్టరేట్ చే నిర్వహింపబడే దిగువ తెల్పిన కరస్పాండెన్స్ కోర్సులకు అడ్మిషన్లు పొరింపబడినవి

1. ప్రవేశ్ (అరింభకులకు ఒక సంవత్సరం ప్రాథమిక కోర్సు)
2. ప్రవీణ్ (మాధ్యమిక పాఠశాల స్థాయిలో ఒక సంవత్సరం కోర్సు)
3. ప్రాగ్య (మెట్రిక్యులేషన్ స్థాయికి సమానమైన ఒక సంవత్సరం అడ్వాన్స్ కోర్సు)

అర్హత:- దిగువ తెల్పిన కేటగిరులలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే అడ్మిషను పొరంభింపబడును i హిందీ కోరకు ప్రభుత్వం కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖ వారిచే హిందీ కోరకు కేంద్రాలు స్థాపించ బడిన ప్రదేశాలలో పనిచేయుచున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు
ii అపరిసనల్ సిబ్బంది
iii క్లాస్ I అధికారులు
iv కేంద్రీయ విద్యాలయాలకు చెందిన స్కూల్ టీచర్లు మరియు
v సాయుధ దళాలు మరియు పత్రిక అండర్ టేకింగ్ ఉద్యోగులు

ఫీజు:- ప్రతి కోర్సుకు నామినల్ ఫీజు రు: 20/-లు (నాలుగు) వసూలు చేయబడును

దరఖాస్తు ఫారాలు మరియు ప్రాస్పెక్టస్‌కు వెంటనే స్వంత చిరునామా గల 24 సెం.మీ × 11 సెం.మీ 25 పైసల స్టాంపులుండేలా పంపివేయబడ్డవి.

కరస్పాండెన్స్ కోర్సెస్ డిపార్ట్‌మెంట్
సెంట్రల్ హిందీ డైరక్టరేట్
(మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సోషల్ వెల్ఫేర్)
న్యూఢిల్లీ-110022

Deep: 511(53)74.

ఆలోచనలకు అపురూపమైన రూపకల్పనే ఇది!



1942లో మేము పెయింట్ పరిశ్రమలో అడుగుపెట్టగానే విదేశాలనుండి మేలురకాల పెయింట్లు దిగుమతిని తగ్గించి చేశాము; అంతేకాదు, దానికయ్యే ఖర్చులను కూడా. అనాటినుండి, వినూత్నమైన పద్ధతిలో, మేలైన ముడిపదార్థాలతో శ్రేష్టమైన పెయింట్లను తయారుచేశాము. ఇది మేము ఎలా సాధించామన్నది ఓ రసాయనిక రహస్యం. అదేమిటో మీకు చెప్పం. కాని మేము సాధించిన ఫలితాలే చెబుతాయి. మరో విశేషం ఏమిటంటే, దిగుమతులను తగ్గించి చేసినా, పెయింట్ల ఎగుమతులను మాత్రం అత్యధికం చేశాము. ఏషియన్ పెయింట్స్

AIYARS.A.480A TL

కొత్తది! నాన్చి శుభ్ర పరిచే
ఓమో
తెల్లని తెలుపు పరిశుభ్రమైన ఉతుకు ఇస్తుంది

రుజువు: ఓమో ముడి ప్రయోగం
(ఇది ఉతికే పద్ధతి కాదు. మామూలుగా ఉతికే సూచనలు ప్యాక్ పైన ఉన్నాయి.)



1. రోజూ ఉతికే బట్టల్లోంచి వంటింట్లో వాడే బాగా మురికి అయిన బట్టను తీసాము.
2. మురికి బాగా దాక్కునే విధంగా ఆ బట్టను ముడి చేసాము.
3. ఆ ముడిచేసిన బట్టను ఇతర బట్టలతో పాటు ఓమోలో 4 గంటల పేపు నానబెట్టాము.
4. 4 గంటల తర్వాత దానిని ఆ ద్రవంలో పిండి...తాడిందాం ....మరి ఆ ముడి బయట పరిశుభ్రంగా ఉంది. ముడి లోపలో మరి?
5. మేము ముడి విప్పాము.... అది లోపల కూడా పూర్తిగా తెల్లని తెలుపుతో పరిశుభ్రంగా ఉంది. దాక్కున్న వదలని మురికిని ఓమో నాన్చి తరిమేస్తుందనటానికి రుజువు యిది. లోపలికి చొచ్చుకుపోయి పరిశుభ్రమైన ఉతుకు యిస్తుంది.

అవును, అమోఘ శక్తిగల ఓమోలో 4-గంటలు నాన్చితే, దాక్కున్న వదలని మురికి పోతుంది. దీనికి హిందూస్థాన్ లీవర్ వారి పూచీ ఉంది.

లింటాస్-OMO.3.295 TL (HB)

హైదరాబాద్‌లో/సికింద్రాబాద్‌లో మాత్రమే లభిస్తుంది

హైదరాబాదు పిలువు

కంగ్రతులేషన్స్

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ,

వైద్య వాచస్పతి

గుండె బాధలు, అనారోగ్యము, పిల్లలు, నరములు బలహీనత, హిస్టీరియా, అనీమియా, శక్తి లోపాలు, రక్తపోటు, ఆర్థరైటిస్, పెప్టిక్ అల్సర్, దక్షత నివారణలు, డ్యూడెనిటిస్, పెప్టిక్ పక్షవాతం

మరియు సాధ్యముకాని ఇతర వ్యాధులకు

హైదరాబాదు:- 1975 జనవరి 8 మరియు 19 తేదీలలో ఉదయం 8.00 నుండి 1.00 గంటల మరియు సాయంత్రం 4.00 నుండి 7.00 గంటల వరకు తాజ్ మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్ ఫోను: 40181 సమయానికి చేరుకోవటానికి విమాన విమానంలో ప్రయాణం చేస్తారు. పై తేదీలను గమనించి వీరి వైద్య సలహాను పొందండి

KALPA PHARMACY

Navratna Chowk, JULLUNDUR CITY, (Punjab).

వార్షిక ప్రణాళిక, బడ్జెట్‌ల రచనకు వీలుగా ఆర్థికపరిస్థితిపై పరిశీలన

ప్రధాని అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశంలో పలు అంశాలపై చర్చ

న్యూఢిల్లీ, జనవరి 9 (పి టి ఐ)

మొత్తం దేశ ఆర్థిక పరిస్థితిపైన, ఉత్పత్తి కొచ్చింపు, ఆహార సరఫరా సారాంశాలపైన ఉన్నత స్థాయిలో నిన్న ఒక్కడ పరిశీలన జరిగింది

ప్రధాని ఇందిరాగాంధీ అధ్యక్షతన జరిగిన ఆ సమావేశానికి ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కేంద్ర మంత్రులు శ్రీయుతులు జగజీవన్‌రామ్, సి సుబ్రహ్మణ్యం, టి ఎ పాయ్‌లతోపాటు ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు పి ఎన్ హక్సర్ కూడా హాజరైనారు

1976-77వ సంవత్సర కేంద్ర బడ్జెట్‌ను, వార్షిక ప్రణాళిక రూపొందించే సందర్భంలో అనేక దేశ ఆర్థిక పరిస్థితులు గురించి ఆ సమావేశంలో చర్చించారు వ్యవసాయ, పారిశ్రామికరంగాలలో అధికోత్పత్తి సాధనకు గతకొనవలసిన చర్యలపై, పరాధీనం విద్యుచ్ఛక్తి కోర్గు చమురు, ఎరువులు మొదలైన అడిక సంబంధించిన విషయాలపై పరిశీలన జరిగింది

దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను దేనికి ముందు అనేక ఆర్థిక వ్యవస్థ పుంజుకునేటట్లుచేయడం ఎలా అనే సమస్య ప్రధానంగా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

మరికొన్ని వారాలలో వార్షిక ప్రణాళిక, బడ్జెట్‌ల రచన ప్రారంభించే ప్రణాళికా సంఘానికి, ఆర్థిక మంత్రిత్వశాఖకూ మార్గదర్శకత్వం వహించవలసిన సందర్భంలో నిన్నటి సమీక్ష జరిగింది

వార్షిక ప్రణాళికపై ముఖ్య మంత్రులతో జరుగుతున్న చర్చలు ఈ నెలాఖరి కిలా పూర్తి కావలసిఉన్నది

1976-78 వ సంవత్సర ప్రణాళికలో పెట్టుబడులపై కేంద్రంలోని వివిధ మంత్రిత్వశాఖలతో ప్రణాళికా సంఘం ఈవరకే చర్చలు ప్రారంభించింది

ఐదవ ప్రణాళిక తొలిసంవత్సరమైన 1974-75 లో వలెనే ఈ సంవత్సరం కూడా 4844 కోట్ల రూపాయల మేర మొత్తం పెట్టుబడితగ్గుతుందనే అభిప్రాయం ప్రాతిపదికగా ఈ చర్చలుసాగుతున్నాయి

పెరిగిన వ్యయాల ద్విస్థాయి ప్రణాళికా పెట్టుబడిని 400-500 కోట్ల మధ్య లోపలే నూతనపన్నులు కనిపిస్తున్నాయి రాష్ట్రాలకు కేంద్రం అందజేసే సహాయం వరమాన సంవత్సర పరిమితిలోనే ఉంటుంది అయితే రాష్ట్ర ప్రణాళికల పెట్టుబడి కొచ్చింపు ఎలాగ అదనపు వనరుల సేకరణకు రాష్ట్రాలు పూనుకోవడం పై ఆధారపడి ఉంటుంది.

ప్రణాళికా పెట్టుబడిని తప్పకో తగినంతగా పెంచే అవకాశం లేదని ఆర్థిక మంత్రిత్వశాఖ. ప్రణాళికా సంఘము గత వారంలో జరిపిన పరిశీలనలోవెల్లడైంది.

1976-78 వ సంవత్సర ప్రణాళిక వనరుల గురించి ఏయే రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే విషయాన్ని గురించి ఒక నిర్ణయానికి వచ్చే నిమిత్తం ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు హక్సర్ త్వరలో రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్నారు.

ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని ఎమ్. చెన్నారెడ్డి విజ్ఞప్తి

సంగారెడ్డి, జనవరి 9

కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు పూర్తి సహకారాన్ని అందించాలని ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎమ్ చెన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు

జహీరాబాద్‌లో కలెక్టరేట్ నకు జరిగిన సత్కారానికి సమాధానం చెబుతూ శ్రీ చెన్నారెడ్డి పై విధంగా విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ పౌరుల ప్రేమాభిమానాలు అయనకు ఈ సత్కారం జరిగింది

తొలుత సత్కరించిన శ్రీ ఎమ్ జగన్నాథరెడ్డి తొలుత స్వాగత ప్రసంగం చేస్తూ సహకార మార్కెటింగ్ సంస్థ అధ్యక్షుడు శ్రీ పాటిల్ రెడ్డి శ్రీ చెన్నారెడ్డిని సత్కరించారు చేశారు

జహీరాబాద్ సమితి అధ్యక్షుడు శ్రీ ఎల్లారెడ్డి వందన సమర్పణ చేశారు

ముషీరాబాద్‌లో 'సురభి ఆర్ట్స్' సంస్థ ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 8

ముషీరాబాద్‌లోని కళాకారుల ఇటీవల సమావేశమై ఇందు కార్యక్రమాలు నిర్వహించడానికి "సురభి ఆర్ట్స్ అసోసియేషన్" పేరిట ఒక సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసుకొన్నారు

ఈ సంస్థ కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయ్యారు

అధ్యక్షులు శ్రీమతి టి విజయలక్ష్మి, కార్యదర్శులు శ్రీ టి. కేశవరావు, కార్యదర్శి శ్రీ ఎస్ ఎ రాందరావు, కోశాధికారి శ్రీమతి జి జయంతి

సభ్యులు శ్రీ వి.జి.కె. రావు, శ్రీ ఎమ్ పిళ్లారిరావు, శ్రీ వి గి నాథరావు, శ్రీ వి రామయ్య, శ్రీ వి కా. బాబు, శ్రీమతి ఎస్ ఎ రాందక్షమాంబ, శ్రీమతి వి ప్రేమ యంతి రావు, శ్రీమతి వి. శారదా, కుమారి నిర్మల.

నిజామాబాదు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, జనవరి 9

మొదటి రోడ్డులో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన వాటర్ వర్క్స్ ఎక్స్‌టెన్షన్ ప్లాంటు (కరువు నుండి రక్షించే పథకం) ను కెటిఆర్ ఆదివారం ప్రారంభించారు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జనార్దన్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ చొక్కారావు, కార్మిక శాఖ మంత్రి శ్రీ టి అంజయ్య, అటవీ శాఖ మంత్రి శ్రీ కె జానారెడ్డి, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జి రాజారాం, పరిశ్రమల వ్యాపారం శ్రీ పి వి రాజేశ్వర్ రావు, పాదరాబాదు మాజీ మేయర్ శ్రీ బి కిషన్‌లాల్ ఈ కార్యక్రమానికి యజమానులు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది కార్మికులు పాల్గొనలేదు

ఆంధ్ర ప్రదేశ్ మంత్రులలో ప్రథమంగా శ్రీ కె కిషన్‌లాల్ నిజామాబాదులో 1972 సంవత్సరంలో ఆటోమేటిక్ ఫ్యాక్టరీ స్థాపించారు.

పోరాట తీవ్రత దృష్ట్యా సైనిక సహాయం

వియత్నామ్, కాంబోడియాల విషయంలో అమెరికా యోచన

న్యూయార్క్, జనవరి 9 (పి టి ఐ)

దక్షిణ వియత్నామ్ కాంబోడియాలలో పరిస్థితి దిన దినం దిగజారుతున్నదనీ అక్కడ ఈ సైనిక సహాయం అందజేయడం అవసరమనీ అమెరికా ప్రభుత్వం భావిస్తున్నది

లోపలా ప్రభుత్వానికీ, విప్లవ దళాలకూ మధ్య పోరాటం తీవ్రమవుతున్న దృష్ట్యా అదనపు నిధుల లేకపోతే లోపలా ఓటమి పరాజయం. పొందే పరిస్థితి నిర్మాణమవడం కలదని అమెరికా రక్షణ శాఖ అధికారులు భావిస్తున్నారు

కాంబోడియా, దక్షిణ వియత్నామ్‌లకు అందజేసే సైనిక సహాయంలో అమెరికన్ పార్టనర్లు కోత విధించడంవల్ల అమెరికా ప్రభుత్వానికి చిక్కు పరిస్థితి ఏర్పడింది త్వరలో కొత్త నిధులు లభించకపోతే, రక్షణ శాఖలో నిధుల కొరత ఏర్పడగలదని కాంబోడియాలో సాగుతున్న ప్రస్తుత పోరాటం మేనెలవరకూ కొనసాగవచ్చునని, అదనపు నిధులు లేకపోతే లోపలా ప్రభుత్వ బలాల నిర్మూలనను తప్పించడం కష్టమనీ అమెరికా రక్షణ శాఖ అధికారులు భావిస్తున్నారు

అత్యవసర పరిస్థితిలో 750 డాలర్ల కేటాయింపే అధికారం అధ్యక్షునికి ఉన్నది త్వరలోనే ఆ అధికారాన్ని ఉపయోగించి అ నిధుల కేటాయిస్తున్నట్లు వెల్లడిస్తారు అయితే లోపలా ప్రభుత్వాన్ని కాపాడడానికి ఆ అదనపు మొత్తం సరిపోతుందా లేదని అమెరికా రక్షణ శాఖ అధికారులు భావిస్తున్నారు

దక్షిణ వియత్నామ్‌కు సంబంధించి సంవత్సరానికి 40 కోట్ల డాలర్ల మేర సైనిక సహాయం అందజేయడానికి అమెరికా ప్రభుత్వం అభ్యర్థించగా 10 కోట్ల డాలర్ మొత్తానికి మాత్రమే అమెరికా పార్లమెంటు అనుమతి ఇచ్చింది. దక్షిణ వియత్నామ్ పోరాటం బాగా తీవ్రమైతే ఆ డబ్బు సరిపోకపోవచ్చు అయితే అప్పుడు పోరాటం తీవ్రమవకుండా అందులకు పోర అందోళన చెందుతున్నారని అధికారులు చెప్పారు

సైగాన్ ప్రభుత్వ బలాలను ఓడిస్తుంది అమెరికా చూస్తూ ఊరుకోదని హామీయిచ్చి హెచ్చరిక చేయడానికి అణ్వస్త్ర సహిత యుద్ధనౌకలను వియత్నామ్‌కు అందించి పెట్టి అక్కడ గట్టిగా భావిస్తున్నారు

కిడపలో మలేరియా వ్యాధి నిర్మూలన ఉద్యోగుల నిరాహారదీక్ష

కిడప, జనవరి 9 (పి టి ఐ)

మలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమం కింద పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లు, పనిచేస్తున్న కార్మికులు ఇక్కడ కలెక్టర్ కార్యాలయం ముందు మొన్నటినుండి రిలే నిరాహారదీక్షను ప్రారంభించారు

గత ఆరువేలనుండి తమకు జీతాలు చెల్లించక పోవడంవల్ల, గత ఐదేళ్ళుగా పనిచేస్తున్నా క్రమబద్ధీకరణ లేకపోవడం, పని భద్రత ఇవ్వకపోవడం, ఇతర సౌకర్యాలను ఎదుర్కొంటున్నామని ఇత్యాదులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి నీరసపడిన నిరాహార దీక్షలను ప్రారంభించారు

పత్రికా ప్రకటన

మా పాత గుమాస్తా శ్రీ కిష్టయ్యగారి కుమారుడు శంకరరావును మా దుకాణం నుండి తేది 28-12-74 న సస్పెండు చేసినాము సదరు శంకరరావు మా దుకాణంనుండి ఒక రసీదు పుస్తకము తీసుకొని సస్పెండుచేసిన తరువాతకూడా మా కాకాదార్లవద్ద నుండి బాకీలు వసూలు చేయుచున్నాడని తెలియవచ్చినది.

శంకరరావునకు మా తరపున బాకీలు వసూలుచేసే హక్కులేదు కనుక శంకరరావుకు డబ్బు యిచ్చువారు ఒక నెల యిచ్చినా అది పెత్తనమునకు మాకు ఎటువంటి బాధ్యతకాని సంబంధముకాని ఉండదనీ యిందుమూలముగా తెలియచేయుచున్నాము.

దీపక్‌లాల్ చతుర్భుజ్

(పార్టనర్)

శ్రీ అనూప్ టీస్ట్రేల్స్

సుబాషి రోడ్

సికిందరాబాదు

(R-5842)

WEST INDIES
Vs.
BUSH XI
30th & 31st Jan. 1975

The picture of the Bush Trophy to be presented to the winners of two one-day international matches between West Indies and Bush XI led by Ajit Wadekar.

(B.A.P.)

HMV

మా ప్రత్యేక కొంటెను నుండి మీరు ఎన్నుకొనే రికార్డులపై 40% తగ్గింపు!

మీరు ఎక్కడా ఈ అవకాశాన్ని పొందివుండరు!

మీ సేవకై ఆదివారం కూడా తెరిచే వుంటుంది!

హిందీ, అబిడ్స్ సూపర్ బజార్

హైదరాబాద్-1 ఫోన్: పి. పి. 44454.

బాంబే కార్యాలయము:- హైదరీబాద్ ఎదురు బజీర్‌బాగ్, హైదరాబాదు-29.

ఫోన్: 88805.

హైదరాబాద్ బజీర్‌బాగ్ లో మాత్రమే

National నిప్పో

లీక్-ప్రూఫ్ బ్యాటరీలు

చిరకాలపు మన్నికతో కూడిన సాటిలేని శక్తిగలవి

నిప్పో హైపర్ మరియు హైలాస్ బ్యాటరీలలో ఎలక్ట్రోలైట్ మెంగానీస్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. ఇవి బ్యాటరీయొక్క శక్తిని, మన్నికను అధికం చేస్తుంది. అంటేగాకుండా బ్యాటరీ దానంతటదే శక్తిని పోగొట్టుకోవడాన్ని తగ్గిస్తుంది.

పెంటల్ జాకెట్‌వలన రక్షణ

పేటెంట్ చేయబడిన లీక్-ప్రూఫ్ నిర్మాణంగల నిప్పో బ్యాటరీలు లోపలి పిన్నైల్ సీలింగ్ గలిగి పెంటల్ జాకెట్‌తో నిర్మించబడ్డాయి. దీనివలన మీ ఉపకరణములకు హాని చేసే తేమ, లీక్ నిరోధించబడుతుంది.

జపాన్ దేశపు నేషనల్ వారి సాంకేతిక విజ్ఞానంతో ఇంతో నేషనల్ లిమిటెడ్ వారిచే తయారుచేయబడినవి.

everest/939a/INL-tl

వాతావరణ సూచన

ఈ శీతాకాలంలో వెచ్చదనాల హాయికి...

ధరించండి 'టెరీన్'/వూల్ సూటింగులు

'టెరీన్'®/వూల్ సూటింగులు వెచ్చదనాల హాయిని మీకందజేస్తున్నప్పుడు శీతాకాలంలో చలిచప్పుడుండదు. ఆలోచనేరాదు. మన దేశంలోని కొన్ని అత్యుత్తమమైన మిల్లులు తయారు చేసిన 'టెరీన్'/వూల్ సూటింగులు ఎంతో వెచ్చదనాన్నిస్తూ ఉన్నదే కలిగించే గ్రేడులో ఇప్పుడు మీకు లభిస్తాయి.

'టెరీన్'/వూల్ సూటింగులు ఎంతో వెచ్చదనాన్నిస్తూ అత్యధిక రీవిని సమకూరుస్తాయి. అంటేగా మందం ఇవి మన్నికైనవి. సులభంగా నలిగిపోనివి. సంరక్షించుకోవడం సులభం. వీటన్నిటిలో పాటు, మరో విశేషం— ఇవి చలికాలమంతా వెచ్చని హాయిని సమకూరుస్తాయి!

మీకు అవసరమైన 'టెరీన్'/వూల్ లభిస్తోందన్నది నిర్ధారణ చేసుకోండి. బట్టలపై 'టెరీన్' ట్రేడ్‌మార్క్‌కోసం చూడండి

TERENE/WOOL

'టెరీన్'/వూల్ వెచ్చదనంతోపాటు మీకు అత్యంత రీవిని సమకూరుస్తుంది!

®'టెరీన్'—టెక్సటైల్స్ అండ్ ఫైబర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

CHAITRA-CAFI-302 TEL

సిండికేట్ బ్యాంక్ చోరీ కేసులో ఒకరి అరెస్టు

నెల్లూరు, జనవరి 9 (పి టి ఐ)

గత నెల 20వ తేదీన సిండికేట్ బ్యాంకు నుండి 10 లక్షల రూపాయల చోరీ జరిగిన కేసులో తమిళనాడుకు చెందిన రామస్వామి మోహన్ అనే వ్యక్తిని నెల్లూరు పోలీసుల మొన్న అరెస్టుచేసారు అతనికి నుండి అరు లక్షల రూపాయల వశపరుచుకున్నట్లు పోలీసుల చెప్పారు

ఈ చోరీ కేసులో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న మరి ఇద్దరు వంటా పరారీలో ఉన్నారు

దక్షిణాఫ్రికాలో గని కార్మికులమధ్య కొట్లాటలు: నలుగురి మృతి

జోహాన్స్‌బర్గ్, జనవరి 9 (యు పి ఐ)

ప్రిటోరియాలోని పెద దెనంగారు గనులలో 12 కిలోమీటర్ల దూరంలో కార్మికుల కొట్లాటలు దిగగా నలుగురు గని కార్మికులు మరణించారు మరి 22 మందిగాయపడ్డారని పోలీసులు చెప్పారు.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietor of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher K. R. Nandagopal L.M.E.E. Editor Gora Sastry